క్లుప్తంగా

ఎమ్మెల్సీ విజయశాంతికి శుభాకాంక్షలు



విజయశాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న పటేల్ రమేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు

భానుపురి : కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతిని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కుటుంబ సమేతంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కృతజ్ఞత సభను జయప్రదం చేయాలి

అర్వపల్లి : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ, బీసీ కులగణనకు ప్రభుత్వం ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే సామేల్ ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ దేవస్థాన చైర్మన్ బైరబోయిన సైదులు కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సభకు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి



శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాలలో గురువారం రాత్రి కవయిత్రి మొల్లమాంబ జయంతిని శాలివాహన(కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మరి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు కుదురుపాక ఉదయ్, మాజీ ఎంపీటీసీ మారపాక సోమయ్య, పాలబిందెల వెంకటయ్య, యాదగిరి, యాకస్వామి, వెంకటాద్రి, చంద్రయ్య, బాబు, సోమయ్య, నరసింహ, వీరేష్, నరేష్, మహేష్, రాచకొండ వీరభద్రం, బాసాని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీలో ఇష్టానుసారంగా వ్యవహరించే వ్యక్తులపై చర్యలు తప్పవని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాలు లేకుండా యడవెల్లిలో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారని, ఆ కమిటీ పాలకవర్గం చెల్లదని తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కొనసాగుతున్న బయ్యా గంగయ్య యాదవ్‌నే అధ్యక్షుడిగా కొనసాగుతారని తెలియజేశారు.

రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన విక్రంకు సన్మానం



విక్రంను సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన కుంభం సోమయ్య-అండాలుల చిన్నకుమారుడు కుంభం విక్రం ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 170వ ర్యాంకు సాధించాడు. శుక్రవారం విక్రంను మాజీ జెడ్పీటీసీ కొర్రపిడత అవిలయ్య, తదితరులు ఘనంగా సన్మానించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూరు (ఎస్) : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. ఏపూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏటి నుంచి ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

నీటి సమస్య తీర్చాలని వినతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఎస్సీ మాలకాలనీలో ఐదు నెలలుగా నెలకొన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై మండల అధికారులతో పాటు కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. అయితే కలెక్టర్ ఆదేశాలతో తాత్కాలికంగా మూడు రోజులు మాత్రమే నీటిని సరఫరా చేశారని, తర్వాత మళ్లీ నిలిపివేశారని కాలనీవాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో బోరువేసి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా హోలి వేడుకలు



సూర్యాపేట : పట్టణంలో హోలి ఆడుతున్న కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట : హోలి ఆడుతున్న మహిళలు, యువతులు



సూర్యాపేట : విద్యానగర్‌లో హోలి వేడుకలో పాల్గొన్న మహిళలు



సూర్యాపేట : హోలి ఆడుతున్న యువతులు



సూర్యాపేట : విద్యానగర్‌లోని గణేష్ చౌరస్తాలో..



చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సూర్యాపేట : బాలాజీనగర్‌లో..



సూర్యాపేటటౌన్ : బీఆర్‌ఎస్ కార్యాలయంలో..





భానుపురి : హోలి వేడుకల్లో పాల్గొన్న సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, తదితరులు



తుంగతుర్తి : అన్నారంలో..



తిరుమలగిరిలో హోలి వేడుకలు..



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..



తుంగతుర్తి : వెంపటిలో హోలి ఆడుతున్న గ్రామస్తులు



నాగారంబంగ్లాలో హోలి ఆడుతున్న చిన్నారులు



నూతనకల్ : మిర్యాలలో హోలి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు



నాగారంలో హోలి వేడుకల్లో పాలొన్న యువకులు



ఆత్మకూరులో హోలీ వేడుకలో పాల్గొన్న యువత



ఆత్మకూరులో వేడుకలో పాల్గొన్న చిన్నారులు



సూర్యాపేట : క్రిష్ణానగర్ కాలనీలో..



అర్వపల్లిలో..



అర్వపల్లి : పర్సాయపల్లిలో..



నాగారంలో హోలి ఆడుతున్న గ్రామస్తులు



సూర్యాపేట : విద్యానగర్‌లో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామంలో హోలి వేడుకల్లో పాల్గొన్న యువతులు



అర్వపల్లి : పర్సాయపల్లిలో పూలు చల్లుకుంటూ హోలి సంబరాలు..

సూర్యాపేటటౌన్ : రంగులు పూసుకుంటున్న చిన్నారులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఎదుట వేడుకల్లో పాల్గొన్న యువకులు



సూర్యాపేట : 60ఫీట్ల రోడ్డులో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



తిరుమలగిరి : హోలి ఆడుతున్న మహిళలు



తిరుమలగిరి : హోలి ఆడుతున్న చిన్నారులు



ఆత్మకూర్ (ఎస్) : వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

పెన్‌పహాడ్ : లింగాలలో..



తుంగతుర్తిలో హోలి ఆడుతున్న గ్రామస్తులు



నూతనకల్ : వేడుకలో పాల్గొన్న మహిళలు



సూర్యాపేట : విద్యానగర్‌లో..

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

నాగారం : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అసెంబ్లీ సమావేశంలో శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని నాగారం మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. అసెంబ్లీలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్, నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, బుక్క శ్రీను, బయ్యం వెంకన్న, పంది శ్రీను, పొదిల నరేష్, చిప్పలపల్లి ఉపేందర్, పరశురాములు, అంజయ్య, వెంకన్న, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైభవంగా సుదర్శన సహిత లక్ష్మీనర్సింహస్వామి హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీసుదర్శన సహిత లక్ష్మీనర్సింహస్వామి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణకుమార్, బండకవి క్రిష్ణ మోహన్, మధుసూదన చారి తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

సూర్యాపేటటౌన్ : జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీఆర్‌ఎస్ నాయకులు నెమ్మాది భిక్షం, జిడి భిక్షం అన్నారు. శుక్రవారం జిల్లా బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళిత స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని భయపెడితే, ఇంకెవరూ ప్రశ్నించరనుకోవడం ప్రభుత్వ అవివేకమన్నారు. దళితుల ప్రయోజనాల కోసం పనిచేసే వ్యక్తి జగదీష్ రెడ్డి అని అన్నారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొల్లె జానయ్య, నాయకులు వల్దాస్ జానీ (జే), బత్తుల ప్రసాద్, ఉపేందర్, సుధాకర్, నెమ్మాది నగేష్, బొడ్డు వినోద్ పాల్గొన్నారు.

సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

నాగారం : మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చెయ్యడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని తాజా మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అధికార పక్షాన్ని ప్రశ్నిస్తునందుకే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. శాసన సభలో ప్రతిపక్షాల నోరు మూయించి, ప్రజా సమస్యలను సభలో చర్చించకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. జగదీష్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని కోరారు. ఆమెతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేసిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జగదీష్‌రెడ్డి ఏ విధమైన తప్పు మాట అనలేదని, స్పీకర్‌ను అవమానించలేదని తెలిపారు.